శా॥ వందే నీరజలోచనం శివనుతం వందే కృపాసాగరం
వందే భక్తజనౌఘకల్పకతరుం వందే ఘనశ్యామలం
వందే మారుతిసేవితం గుణనిధిం
వందే మునీంద్రార్చితం
వందే జానకిమానసాబ్జమధుపం
వందే గురుం రాఘవం॥ 114

ఉ॥ రాముఁడె తల్లిదండ్రి, రఘు రాముఁడె
భర్తయు, నాప్తబంధుఁడున్
రాముఁడె, కూర్మిమిత్రుఁడును రాముఁడె,
యొజ్జయు రామచంద్రుఁడే
రాముఁడె సర్వరక్షకుఁడు, రాముఁడె
దైవము, ప్రేమతోడ నా
రాముఁడు నామనంబున నిరంతరముం
వసియించుగావుతన్ 115

సీ॥ చిన్నిపాపండయ్యు-చెనటిదైత్యులఁగూల్చి
కౌశికుయాగంబు గాచెనెవఁడు?
పావనంబగునిజ-పాదరజంబుచేఁ
బడతిశాపంబును-బాపెనెవఁడు?
భుజదర్పమేర్పడ-బురహరువిలుద్రుంచి
యవనిజఁజేపట్టి-యలరెనెవఁడు?
బలధైర్యశౌర్య సంపత్తి-భార్గవుఁగెల్చి
క్షితిరాజకులమును, రక్షించెనెవఁడు?
అమితకృపమోక్షమొసగె బోయతకు నెవఁడు?
ఇనజుఁగపిరాజ్యపదమున నునిచెనెవఁడు?
మారుతాత్మజు సప్రేమ మనిచెనెవఁడు?
రావణానుజు లంకకు రాజుఁజేసి
భక్తతతిఁ బ్రీతిఁబ్రోచిన-ప్రభుఁడెవండు?
అట్టినాస్వామి రఘురాము-నాశ్రయింతు. 116

సీ॥ నీచరణంబులే-నిఖిలలోకములకు
శరణంబులైయొప్పె సరసిజాక్ష!
నీనామమంత్రంబె-నిఖిలలోకముల
తారకమంత్రమై-తనరెనీశ!

నీపుణ్యచరితలే-నిఖిలలోకములకు
భవహరణంబులై - పరగెనభవ
నీపూజనంబులే-నిఖిలలోకములకు
ముక్తిమార్గము లయ్యె-పుణ్యపురుష
నీదు సేవయె నాపుణ్య నిధియటంచు
నమ్మి నీదివ్యమూర్తిని నాదుహృదయ
పీఠమున నిల్పి పూజింతుఁ-బ్రేమ కోడ
సత్కృపామతిఁ బ్రోవుమా జానకీశ. 117

సీ। సౌందర్యరాశియౌ-జానకీ దేవిని
సహధర్మిణిగనిచ్చె జనకరాజు,
ఆదరంబునసిచ్చె నస్త్రసంతతినెల్ల
ఘనతపోమహిముఁడౌ-కౌశికుండు,
అవనిజ జాడల నారసి యెఱింగి
యామె సేమము చెప్పె ననిలజుండు,
జానకిం బడయుగ-సర్వసాహాయ్యము
నాదరంబునఁ జేసె-సూర్యజుండు
ధన్యతములైరి వారలీ ధరణి గాంచ
నేను జేసెడి సాహాయ్య-మెద్దికు ?
ఐననొసగెద నే భాష్పమానమాల
సత్కృపాంగన బ్రోవుమా జానకీశ. 113

శ్రీరామ దండకము

శ్రీ జానకీ మానసాంభోజ మిత్రా। పవిత్రా। సుచారిత్ర। కౌసల్యపుత్రా। రఘూత్తంస। శ్రీరామ। శ్రీ వాసుదేవాచ్యుతా। పద్మనాభా। హృషీకేశ। నారాయణా। మాధవానంత। దామోదరా। భక్త దుఃఖాపహారా। దయాసాగరా। మందరోద్ధార। గోవింద। గోపాల। శౌరీ। మురారీ। హరీ। పన్నగాధీశ తల్పా। జగన్నాథ। దేవేశ। నీదివ్య లీలావిశేషంబులన్ సన్నుతింపంగ నా బ్రహ్మరుద్రేంద్ర బృందారకుల్ జాల రెన్నంగ నేనెంతవాడన్? విదేహాత్మజాధీశ। బాలుండవై యుండియున్ దానవిన్ దాటకిన్ ద్రుంపలేదా? సుబాహ్వాది మాయావులౌ దానవానీకమున్ద్రుంచి గాధేయు యజ్ఞంబుఁ గాపాడలేదా ? పవిత్రంబులైనట్టి నీపాద రేణు ప్రసారంబుచే రాతినిన్ నాతిగాన్ జేయలేదా ? ధరానాథులెల్లన్ భయ భ్రాంతులై చూడ గాధేయుఁ డుప్పొంగ గౌరీశుచాపంబు దోర్లీల భంగంబు గావించి లావణ్య తారుణ్య లీలావిలాసంబుల న్నెంతయు నొప్పు

ప్రియింపంగఁ గారుణ్యమొప్పార నక్తంచరశ్రేష్ఠుమన్నించి బ్రోవంగలేదా ? కపివారిధిమున్ గూడి సంద్రమ్ము నత్యంత శీఘ్రంబుగాదాటి లంకాపురింజొచ్చి వంగాంచి యా రావణుండాగ్రహోదగ్రుఁడై శూరులైనట్టి రాత్రిం చరాధీశులం సైన్యయుక్తంబుగా సంగరక్షోణికిం బంపినన్ వారలేతెంచి యొక్కుమ్మడిం దాకినన్ ధైర్యమున్వీడ కత్యంతకోపంబునన్ వజ్రసంకాశవత్తా దివ్యబాణంబులన్ వారి ప్రాణంబులం బాపఁ గాలేద? ఆయింద్రజిత్తుండు మాయావియై యంబరమ్మున్ బ్రవేశించి దివ్యాస్త్ర జాలంబుచేఁ గీశసంఘంబు నొప్పింపఁగా నాంజనేయా న్వితుండైన సౌమిత్రి ధన్వంబుబద్ధజ్యమ్ముగావించి రక్షో వరుల్ భీతిఁగుందంగ నాదిత్యులుప్పొంగ దివ్యాస్త్రముల్ దొడ్గి వైరిన్విలోకించి వైవన్ దదస్త్రంబు తీవ్రానల జ్వాలలన్ గ్రక్కుచున్ వైరివీరుల్ విలోకింపరానట్టి తే జోవిశేషంబుచే నొప్పుచున్ మన్నుమిన్నేకమై యేగి యయ్యింద్రజిత్తున్ రణక్షోణిఁ గూల్పంగ వీక్షించి యా హ్లాదముం బొందలేదా ? దశాస్యుండు రోషించి శక్తిం బ్రయోగింప నాశక్తిచే మూర్ఛఁగొన్నట్టి సౌమిత్రిని గాంచి యత్యంత సంతాపముం జెంద సద్భక్తుఁడా

వాయుసూనుండు వేగంబునన్ మందరాద్రిన్ సమీపిం
చి ఘోరాకారమూర్తుల్ తనుం దాకినన్ వారి ప్రాణంబులం
బాపి సంజీవినిం గొంచు సూర్యోదయమునకుం బూర్వమే లం
కకేతెంచినన్ దన్నుగోరూఖ్త దివ్యౌషధివాసిత వాతంబు
గాత్రంబులన్ సోక మూర్ఛల్ దొలంగం గపిశ్రేణితో
గూడి నిద్రించి మేల్కన్న చందంబునన్ లక్ష్మణుండంత
మేల్కాంచి లేనవ్వునన్ లేచి సద్భక్తి మీరంతయున్
ప్రముఖ నం బెన్నిధిం గాంచి పెల్లుబ్బు నిర్భేదచందంబు
నన్ దమ్ముఁడిన్ గౌగిటం జేర్చి సమ్మాన బాష్పంబుల
వ్యాప్తుఁ జుంబించి సంభావితుం జేయ లేదా? బలంబుల్ వడిన్
పన్ను గిల్లంగ నా రావణుం డంతయున్ భీతిచేగుంది దశక్రో
ధితుండున్ మహాకాయుఁడున్ రోషరక్తాక్ష విశ్రాంతసా
ర్ధంబువన్ భీతిసంక్షుబ్ధలోకున్ ఘనున్ దమ్మునిన్ గుం
భకర్ణు న్వలోకింప నాతండు వేగంబ నక్తంచర గ్రా
ముల్ దోడురా వాహినీ యుక్తుఁడై భండనక్షోణికేతెం
చి దోర్దర్పమొప్పార నవ్వానర వ్రాతమున్ దున్మి తూ
టాడినన్ వానరుల్ భీరులై "రామ! శ్రీరామ! సీతా
పతే! మమ్ము రక్షింపవే" యంచు మీ యొండఁ జేరంగ

సీతామహాదేవి పాలిక్ గ్రహింపంగ లేదా? నరేంద్రుల్
మదోన్మత్తులై సంచరింపంగ వారిన్ దండంబుచే వ
ధ్యము మారుల్ పొందంగోన, ఈ భాగ్యవృక్షు లీలనిర్జించ
లేదా? ధరాజాతయున్ ఆత్మీయుండున్ వెసన్ వెంటదా
దంక్రి వాక్యంబుఁ బాలింప నాదంచకావణ్య సీమన్
దపోవృత్తి సంచారమున్ సల్పి దుర్మార్గుతా దైత్యులం
జెల్చి దండాడి మాంసాద్ర సంఘంబుచే సన్నుతుల్ గాంచ
లేదా? ఖలుండా దశాస్యుండు నిర్వండ తేజుండగాఁ జూచి
సాధ్వీలలామంబు శ్రీజానకిం గొంచు నాలంకతున్ బోవఁ
నేతెంచి యాసాధ్విజాడల్ లవం జెప్పియున్నారయున్ జేక
దుఃఖంబుచేఁ గుందలేదా? సతింగానలేఁగ నంగాఁచోవ
నాదారిలోఁ బక్షిరాజున్ జటాయుక్ విలోకింప నాతండు
శ్రీజానకీదేవి వృత్తాంతముం దెల్ప సమ్మోదముం బొంది
యా పక్షికిన్ మోక్షమున్ దక్షతన్నిచ్చి రక్షింపలేదా?
మరుత్పుత్రుఁడౌ యాంజనేయుండు సద్భక్తుఁడై యుక్తి
నల్ సేయ సమ్మోదముం బొంది సుగ్రీవుసఖ్యంబుఁ జేమా
ర గావింపలేదా? బలోన్మత్తుఁడైనట్టి యా వాలి నాలంబు
నన్ గూల్చి సుగ్రీవు నవ్వానరశ్రేష్ఠు రాజ్యంబునన్
నిల్పి పోషింపంగ లేదా? ధరాజాత వృత్తాంతమున్నారయున్

శ్రీకర వార్తమున్ బంపగా నంజనీ పుత్రుండా దక్షిణాబ్ధిన్ వడిన్ దాటి లంకాపురింజొచ్చి సీతామహాదేవికై వాడ వాడవ్వవలోకించి యొంటొప్పటుసంగానత్యంత శోకంబుచే నాయశోకాఖ్య వొప్పారు నుద్యాన సీమన్ వెసన్ జొచ్చి యుద్దొక్క వృక్షంబు మూలంబునన్ మూర్తిగొన్నట్టి శోకంబు చందంబుగా నొప్పుచున్ బెబ్బులుల్ చుట్టి యున్నట్టి లేడిన్ వలెన్ దానవీమూక మధ్యంబునందున్న యాబాలలామంబునున్ గాంచి, యాదేవియే సీత యని నెంచి తెవ్వా మొక్కుం దెల్పి మీ యంగుళిన్ భక్తితోనిచ్చి మీ క్షేమముల్ దెల్పి యాదేవి చూడామణిం గొంచు నేత్రాంచ శేళస్వనం బెల్ల ధ్వంసంబు గావించి మాయావులౌ రాక్షసానీకమున్ గూల్చి లంకాపురిం గాల్చి యేతెంచి మీ పాద పద్మంబులన్ భక్తి సేవించి భూపుత్రి వృత్తాంతమున్ జెప్పినన్ మోదమున్ బొందలేదా? కపివ్రాతముల్ గొల్వ సుగ్రీవ నీలాంజనేయాంగదాదుల్ మహాభక్తితో పాయమై వెంటరా లక్ష్మణుం గూడి యాదక్షిణాబ్ధిన్ వడిం జేరి వారాగశిర్వంబు మాయించి యానీలుచే సేతువున్ వేగనిర్మింపగాం జేయలేదా? మహాభక్తితో మీదు పాదాంబుజ ద్వంద్వమే సర్వసంపత్కరంబంచు మిమ్మాశ్ర

గారుణ్యచిత్తంబునన్ వారిచింతల్ గృపంబాపి కోదండ
టంకారమున్ జేసి దివ్యాస్త్రరాజిన్ నిగుడ్పంగ రా
త్రించరుల్ నుగ్గునూచై రణోర్విన్ బడంజూచి గోపించి
యాకుంభకర్ణుండు మిమ్మున్ వడిన్ దాకి నానాస్త్రజా
లంబుచే నొంచినన్, వానిగైకోక లోకంబులెల్లన్ భ
యభ్రాంతమై చూడ బ్రహ్మాస్త్రమున్ వైచినన్ వాడు
దద్ఘోర బాణాగ్ని భస్మీకృతాంగుండునై నేలంగూలన్
గపిశ్రేణులంర్చెన్ సురుల్ ఖేదముల్ బాసి సమ్మోద
ముప్పార నిమ్మచ్చనల్ సేయలేదా? రణక్షోణిపుత్రా
ప్తపుత్రానుజుల్ గూలినం దైన్యముంబొంది దైత్యేంద్రు
డుద్దండతన్ సర్వసైన్యంబు సన్నద్ధమున్ జేసి దివ్యాస్త్ర
సందోహముల్ దాల్చి యుక్తంబులౌ వస్త్రమాల్యాను
లేపంబులన్ బ్రీతిగైసేసి గౌరీశు సద్భక్తిం బూజించి తె
క్రింపరానట్టి సైన్యంబులంగొంచు యుద్ధావనిం జొచ్చి
పుంఖానుపుంఖంబుగా నస్త్రసందోహమున్ వైచి తూ
టాడినన్ వానరుల్ దైన్యతంనుంది "ఓ రామ! శ్రీ
రామ! శ్రీ జానకీరామ! రక్షోవిరామా! దురాత్మున్
దశగ్రీవు మన్నాడిని, నీదాసులన్ మమ్ముంగాపాడవే!"
యంచు వేడన్ పడిన్ వారి సంతాపముందీర్చ దివ్యా -

శస్త్రజాలంబుచే రావణుం గాసిలంజేసినన్ వాఁడు దర్పిం
చి లావితయున్ వీడ కత్యంత శౌర్యోద్ధతిన్ దాకి క్రొవ్వా
డి బాణంబులన్ మిమ్ముఁ గాసిల్లఁగాఁ జేసినన్ రౌద్రతన్
క్రూరనారాచ వర్గంబుచే దైత్యసంఘంబుఁ దూటాడి
దోషాచరశ్రేష్ఠు నొప్పించి దర్పించినన్, వాఁడు చొప్పిం
తయున్ దప్పకా వెంటనే మూర్ఛనొప్పించినన్, కాలరు
ద్రాకృతిన్ వైరి సంఘంబుపైఁ దున్మి రాత్రించరాధీశు
నా రావణున్ వెంటనే మున్ను బ్రహ్మాస్త్రమున్ విటసంధిం
చి సంశుద్ధ చిత్తంబుచే వైవ నయ్యస్త్రరాజంబు భూ
మ్యంతరిక్షంబు లేకంబుగా నిండి తీవ్రానల జ్వాలలన్ గ్రి
క్కుచున్ దృష్టికి వెక్కసంబై యమిత్రాంత మత్యంత నూ
ర్ధ్వ పక్షంబుచే భండనక్షోణి మేసుల్ వడిన్ వాల్చి
గా నేగి దైత్యోరసం దాకినన్ వాఁడు నిర్వ్యగ్రుఁడై నిజ
విచ్ఛిన్న పక్షంబులై క్షోణిపై వ్రాలు క్షోణీధరంబట్లు
ప్రాణంబులం బాసి యుద్ధావనిం గూలఁగా లోకముల్
సంతసిల్లెన్ దిగీశాది బృందారకుల్ మోదితస్వాంతులై
దుందుభి వాద్యముల్ మ్రోయ రంభాది వేశ్యాంగనల్
లాస్యముల్ సల్ప, కల్పప్రసూనాళి వర్షించి సద్భక్తి
మీపాదపద్మంబులం గొల్వఁగా లేద ? ప్రేమాంతరంగం

బుచే భక్తుఁడౌ రాక్షసేంద్రునకున్ లంకకున్ రాజుగాఁ జేసి
మీభక్త వాత్సల్యముం దెల్పఁగా లేద? దైత్యేంద్రుని
ర్బంధమందున్న సీతామహాదేవి సౌశీల్యమున్ సంశయిం
పంగ నాదేవి యగ్నింబ్రవేశింప నాసప్తజిహ్వుండు శ్రీ
జానకిం దెచ్చి మీకిచ్చి యాదేవి సౌశీల్యముం సర్వసేనా
సమక్షంబునన్ జాటినన్ భూమిజం బ్రీతిఁ జేపట్టి సువ్యో
మయానంబు నాపుష్పకారూఢులై వచ్చి ప్రీతిన్నయో
ధ్యాపురింజొచ్చినన్ మాతలున్ భ్రాతలున్, మంత్రులు
న్ బౌరులున్, మానులున్ భక్తులున్, హర్ష బాష్పాళి చె
క్కిళ్ళపైరాల మీదివ్యసంకర్షనత్యూర్జితా ఘూఘులైమీ
సచ్చారిత్రముల్ నెమ్మి గీర్తింపలేదా? సతీరత్నమా
జానకీదేవి వామాంకపీఠంబు నంగొప్ప సౌమిత్రి శ్వేతా
తపత్రంబుఁ బట్టంగ, కైకేయి సూనుండు శత్రుఘ్నుఁడున్
రెండు పార్శ్వంబులన్ నిల్చి సద్భక్తి వింజామరల్ వీవ
నాయాంజనేయుండు సంప్రీతి పాదంబులన్నొత్త సుగ్రీవ
నీలాంగదుల్, భల్లుకేశుండు. రాత్రించర శ్రేష్ఠుండున్
సర్వయోగీంద్రులున్ భక్తులున్ బౌరులున్ జేరి సద్భ
క్తి సేవింప రాజ్యాభిషిక్తుండవై తండ్రివోలెన్ బ్రజన్

బోధించి మన్నింపలేదా ? కృపాసాగరా ! జానకీనాథ !
శ్రీరామ ! నిన్ సన్నుతింపంగ నాపద్మగర్భుండు, రు
ద్రుండు, శేషుండు, కాత్యాయనీ దేవియున్ జాలరో
దేవ ! ఆ సోమకుండాగమ వ్రాతమున్ గొంచు నబ్ధిన్
జొరన్ మీనువై నన్ విరోధిన్ నిరోధించి సాధించి వేదం
బులన్ వేధకున్ వేల్పులగ్గింపగా నీవె ! దేవాసురుల్
పాలమున్నీరుద్రచ్చంగ నమ్మందరంబబ్ధిఁ గ్రుంకన్ మహా
కూర్మ రూపుండవై యద్రిఁ బైకెత్తవే ! ఆ హిరణ్యాక్షుఁ
డుద్దండ గర్వాతిరేకంబునన్ ధారుణిం జాపగాఁజుట్టి పా
తాళముం జొచ్చినన్ వానిఁగ్రోడంబవై దన్ని విశ్వంభరన్
గొమ్మునన్నెత్తి రక్షింపవే ! బాలుడౌ భక్తు బ్రహ్లాదు
వాక్యంబుఁ బాలింప స్తంభంబునన్ నారసింహుండవై
పుట్టి దైత్యుం బట్టి శిక్షింపవే ! శౌర్య తేజో విశే
షంబులన్ నిర్జరేంద్రాది దిక్పాల సంఘంబులన్ లీల ని
ర్జించి త్రైలోక్య సామ్రాజ్యముం బొంది యత్యంతమా సా
హసౌదార్య తేజంబుల న్వెల్గు వైరోచనుం వేడి పాదత్రి
యుం బొంఫరన్ బొంది బ్రహ్మాండమున్ నిండి భూమ్యంత
రిక్షంబులన్ రెండు పాదంబులం గొల్చి వేరొక్క పాదంబు
దైత్యుని శీర్షంబునన్ మోపి పాతాళము న్నంటగా

ద్రోహికిఁ స్వారాజ్య పీఠంబునన్ శక్రునిన్ నిల్పి రక్షింప
వే? దుర్మదోద్రేక రాజన్యలోకంబు నత్యంత దర్పోద్ధతిన్
దాకి మునిశ్రేష్ఠుడు మాయుల్ గుఠారంబుఁ జామదగ్న్యుండ
వై త్రుంపవే? రామచంద్రుండవై రావణుఁ బుత్ర మి
త్రానుజ వారిత యుక్తంబుగాఁ ద్రుంపవే? వాసుదేవుండ
వై దుష్టులౌ కంసచేదీశ సాల్వాది భూనాథులం ద్రుంచి
భక్తాళికిఁ భద్రముల్ గూర్చి కాపాడవే? బుద్ధదేవుండ
వై మేటిధర్మం బహింసావ్రతంబంచు భూమండలం బెల్ల
చాటించి దేశంబునఁ శాంతి సద్ధర్మముల్ నిల్పవే? ధారు
ణిన్ కల్కి మూర్తిన్ బ్రవర్తిల్లి ధర్మంబు స్థాపింపఁగారావె?
ఓదేవ! నిన్ సన్నుతింపంగ నాబోటికిన్ శక్యమే? మూఢ
చిత్తుండ, రాగాదిబద్ధుండ, స్వల్పజ్ఞుఁడన్, నీకమాయా
విమోహాంతరంగుండనై సత్యమున్ గానఁగాలేక భార్యాసు
తా రామగేహంబులున్ భోగముల్ నిత్యశ్రేయంబులం
చాత్మలో నెంచి సంసారవారాశిలోఁ జిక్కి సంతాప సం
తప్త చిత్తుండనై యున్న నన్నుద్ధరింపంగ నీదివ్య పద్మాం
ఘ్రి సంసేవనంబే సమర్థంబు వేరెవ్వరిన్ వేఁడ నన్నున్
విపన్నున్ గృపన్ జూచి, నీపైన సద్భక్తియున్ సజ్జన

వ్రాత సంసేవయున్, జ్ఞానమున్ శీలమున్ శాంతమున్
దాంతమున్ సత్యమున్ ధర్మమున్ సర్వభూతాళిపై
నిర్మల ప్రేమయున్ నీదులీలా విశేషంబులన్ సన్నుతిం
పంగ సద్వాంఛయున్ సద్యశంబున్ గృపాయత్తచిత్తం
బునన్నిచ్చి నాపాపపుంజంబులం బాపి, దుఃఖంబులన్
మాపి, దైన్యంబులన్ దూల్చి, యజ్ఞానమున్ గూల్చి,
మాత్సర్యమున్ మాన్చి, క్రోధాదులన్ గాల్చి, రాగా
దులన్ రాల్చి, రోగాదులంద్రుంచి జన్మాఘాలన్ జీల్చి
భద్రంబులం గూర్చి నాజన్మసాఫల్యముం జేసి రక్షింపవే
భక్తచింతామణీ! పాహిమాం! పాహిమాం! పాహిమాం!
రామచంద్రా! నమస్తే, నమస్తే, నమస్తే నమః.

శ్రీ రామచంద్రార్పణ మస్తు.

తే॥ సర్వధారి సంవత్సర చైత్రశుద్ధ
నవమి శనివార పుణ్యదినమ్మునందు
జరుగు శ్రీరామ నవమి యుత్సవము వేళ
భక్తి గృతి నిచ్చితిన్ రామ భద్రునకును.

తప్పొప్పుల పట్టిక

పేజీ.	పద్యము	తప్పు	ఒప్పు
(ii)	విన్నపము	కైవశం.	కైవసం.
	,,	కించిజ్ఞత	కించిజ్జ్ఞత
(iii)	,,	దక్షిణాంబ	దక్షిణంబ
	,,	దెలియకనే	దెలియకయే
	,,	మన్నిచి	మన్నించి
	,,	నానందాశ్రు	నానందాశ్రువు
	,,	కర్పించుకొంటిని	కర్పించితిని
2	3	డాసగును	డాసంగును
4	11	వసుధేశుడు	వసుధేశుడు
5	17		దేవేంద్రారి
9	26	ధవళమ్మై	ధవళమై
	,,	భ్యారసతుష	భ్యాసరతుష
10	3	దుగ్ధవరాశి	దుగ్ధవారాశి
12	12	పావసంబైన	పావనంబైన
13	18	శుశ్లోకు	సుశ్లోకు
15	30	పద్రాయక	ప్రదాయక

పేజీ	పద్యము	తప్పు	ఒప్పు
16	34	సురుల	సురల
20	50	పుణ్య	పుణ్య
21	52	భక్తపారీణ	భక్తపాలన
22	56	భవభయాచ్ఛేదన	భవభయచ్ఛేదన
28	80	సంతయే	సంతియే
29	85	ననెట్లు	నన్నెట్లు
31	94	లక్ష్యమె	లక్ష్యమై
34	104	సపనయించి	నపనయించి
36	113	హేయుహాల్య	హేఅహాల్య
		హేయుర్క	హేఅర్క
38	116	లోకముల	లోకములకు
40	దండకము	సుబాహ్వాది	సుబాహ్వాది
42	,,	వారాగశిర్వంబు	వారాశిగర్వంబు
43	,,	రాత్రించరాధీశులం	రాత్రించరాధీశులన్
45	,,	కృతాంగుడ్డునై	కృతాంగుండ్డునై
47	,,	స్వేతాతపత్రంబు	శ్వేతాతపత్రంబు
46	,,	వైరోచనుంవేడి	వైరోచనున్వేడి

The National Press, Madanapalle. C. 500.

13679

తే॥ మూఁడుమూర్తులకును మూల మూర్తివీవు
మూఁడుగుణముల కవ్వలి మూర్తివీవు
వివిధ తత్త్వార్థ లక్ష్యమై వెలసెదీవు
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ ! 96

తే॥ నిర్గుణంబు, నిర్ద్వంద్వంబు, నిరుపమంబు
నిర్వికల్పంబు, సత్యంబు, నిర్మలంబు,
నిగమవంద్యంబునై యొప్పు నీదు మూర్తి
శరణు జొచ్చితి నను బ్రోవు జానకీశ 97

తే॥ అలసహస్రార పద్మమధ్యంబునందు
ప్రణవనాదరూపుండవై ప్రజ్వరిలుచు
దివ్యయోగీంద్ర నుతుడవౌ దేవ నిన్ను
శరణు జొచ్చితి నను బ్రోవు జానకీశ ! 98

తే॥ సత్వగుణు మోక్షదాయకుఁ బరమపీఠ
నిలయుఁ బరరూపుఁ బరమాత్ము నీరజాస
నాదిసుర సేవ్యు భవరోగహారు నిన్ను
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ ! 99

తే॥ వేయిశిరములు కరములు వేయిగల్గి
వేయిపదములు నేత్రముల్ వేయివెలయ
వేయిసూర్యుల కాంతితో వెలుగునిన్ను
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ. 100

తే॥ ఎవడు దనమాయచేత నీ భువనములను
సృష్టిజేసి పోషించి నశింపజేసి
లీలమోదింపుచుండె శ్రీలోలు నిన్ను
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ. 101

తే॥ ఆత్మయే నీవు నాదేహ మాలయంబు
బుద్ధియే నీదు జాయ సీత పుడమితనయ
యసువులే నీదు పరిజనులనుచు నెంచి
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ ! 102

తే॥ పద్మభవ భర్గ నిర్జర పతులకైన
దెలియగారాదు నీమాయ దేవ దేవ !
అల్పమతినైన నేనెట్లు నెరుగగలను ?
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ ! 103

తే॥ సారహీనంబు భవమహీశిఖ సంయుతంబు
విషయసక్తంబు క్రోధాగ్ని భీకరంబు
నైన సంసారదుఃఖంబు సహనయించి
శరణుజొచ్చిన, నను బ్రోవు జానకీశ ! 104

తే॥ జీవితార్ణవమందున జిక్కి-వివిధ
దుఃఖవీచికలం గ్రుంగి తూలఁగినధృతి
వడలునట్టి బ్రోతువనెడి కొండంతయాశ
శరణు జొచ్చితి ననుబ్రోవు జానకీశ ! 105

తే॥ జీవితాబ్ధి మధ్యంబున-జిక్కి-మిగుల
సంచలించెడి నాదు సంసారనౌక
గాంచిదరిఁజేర్చి రక్షించు కర్ణధార
కుడవు నీవొక్కరుండవే-కువలయాక్ష !
శరణు జొచ్చితి ననుబ్రోవు జానకీశ 106

తే॥ జీవితము బుద్బుదంబు సుస్థిరముగాదు;
ఎప్పుడెట్టుల నేగునో యెరుగరాదు,
కావనిప్పుడె నీపద కంజములను
శరణు జొచ్చితి ననుబ్రోవు జానకీశ ! 107

తే॥ దారసుతబంధు మిత్రముల్ - ధనగృహాదు
లైహికంబగు భోగంబు లస్థిరములు;
నీపదాంబుజ సేవయే నిత్యమరయ;
శరణు జొచ్చితి ననుబ్రోవు జానకీశ ! 108

తే॥ తనువు విడనాడి జీవుండు తలగువేళ
నిన్ను స్మరియింప నేర్తునో - నేర్వలేనొ
కావనిప్పుడె నీనామ - ధ్యానమొసగి
సత్కృపామతిఁ బ్రోవుమా జానకీశ 109

తే॥ యముని పాశంబులం జిక్కియడలు వేళ
దారసుత బంధుమిత్రులు - దరికిరారు
అపుడు నాకాసటగ నిల్చి - యార్తిఁ బాప
శరణు జొచ్చితి ననుబ్రోవు జానకీశ 110

తే॥ క్రూరులైనట్టి రావణ కుంభకర్ణు
లాదిగాగల్గు యసురుల హతమొనర్చి
భువనములనెల్లఁ బ్రోచిన పుణ్యమూర్తి
శరణుజొచ్చితి ననుబ్రోవు జానకీశ. 111

తే॥ సీతవామాంకమున బ్రీతిఁ జెన్నుమీఱ
భరతలక్ష్మణులవనారు-లరసికొల్వ
వాయుసూనుండు పాదముల్ బట్టుచుండ
సూర్యసుత రాక్షసేశ్వర-సూరిజనులు
కౌశికవసిష్ఠ వాల్మీకి గౌతమాది
మౌనివృషభులు మంత్రి సామంత నృపులు
పౌరజనములు భటులు సద్భక్తవరులు
చేరి నందమున సేవింప-సింహపీఠి
వెలసి పేరోలగంబున్న వేదవేద్య
రాజవరు ధీరు పట్టాభిరామునిన్ను
శరణుజొచ్చితి నను బ్రోవు జానకీశ. 112

శా॥ హే సీతాధవ! హే దయాజలనిధే! హే భక్తచింతామణే
హే సర్వాత్మక! హే యహల్యవరదా!
హేయర్క-వంశాగ్రణే!
హే సుగ్రీవ మరుత్సుతార్చితపదా!
హే పద్మపత్రేక్షణా
హే సర్వేశ! భజామి త్వాం రఘుపతే!
హే రామచంద్రప్రభో! 113

శా॥ వందే నీరజలోచనం శివనుతం వందే కృపాసాగరం
వందే భక్తజనౌఘ కల్పకతరుం- వందే ఘనశ్యామలం
వందే మారుతి సేవితం గుణనిధిం-
వందే మునీంద్రార్చితం
వందే జానకి మానసాబ్జమధుపం-
వందే గురుం రాఘవం॥ 114

ఉ॥ రాముఁడె తల్లిదండ్రి, రఘు రాముఁడె
భర్తయు, నాప్తబంధుఁడున్
రాముఁడె, కూర్మిమిత్రుఁడును రాముఁడె,
సొజ్జయు రామచంద్రుఁడే
రాముఁడె సర్వరక్షకుఁడు, రాముఁడె
దైవము, ప్రేమతోడనా
రాముని నామనంబున నిరంతరమున్
వసియించుగావుతన్ 115

సీ॥ చిన్నిపాపండయ్యు-చెనటిదైత్యులఁగూల్చి
కౌశికుయాగంబు గాచె నెవడు?
పావనంబగునిజ-పాదరజంబుచేఁ
బడతిశాపంబును-బాపె నెవడు?
భుజదర్ప మేర్పడ-బురహరువిలుద్రుంచి
యవనిజాఁ జేపట్టి-యలరె నెవఁడు?
బలధైర్యశౌర్య సంపత్తి-భార్గవుఁ గెల్చి
క్షితిరాజకులము, రక్షించె నెవడు?
అమితకృపమోక్షమొసగె బోయతకు నెవడు ?
ఇనజు గపిరాజ్యపదమున నునిచె నెవఁడు?
మారుతాత్మజు సప్రేమ మరిచె నెవఁడు ?
రావణానుజు లంకకు రాజు జేసి
భక్తతతిఁ బ్రీతిఁ బ్రోచిన-ప్రభుఁడెవండు ?
అట్టినాస్వామి రఘురాము-నాశ్రయింతు. 116

సీ॥ నీచరణంబులే-నిఖిలలోకములకు
శరణంబులై యొప్పె సరసిజాక్ష !
నీనామమంత్రంబె-నిఖిలలోకముల
తారకమంత్రమై-తనరెనీశ !

నీపుణ్యచరిత లే-నిఖిలలోకములకు
భవహరణంబులై-పరగెనభవ
నీపూజనంబులే-నిఖిలలోకములకు
ముక్తిమార్గము లయ్యె-పుణ్యపురుష
నీదాసేవయె నాపుణ్య నిధియటంచు
నమ్మినీదివ్యమూర్తిని నాదుహృదయ
పీఠమునునిల్పి పూజింతుఁ-బ్రేమకోడ
సత్కృపాయుతిఁ బ్రోవుమా జానకీశ. 117

సీ॥ సౌందర్యరాశియౌ-జానకీదేవిని
సహధర్మిణిగనిచ్చె జనకరాజు,
ఆదరంబునసిచ్చె నస్త్రసంతతినెల్ల
ఘనతపోమహిముఁడౌ-కౌశికుండు,
అవనిజ జాడల నారసి యెఱిఁగించి
యోగసేమము చెప్పె ననిలజుండు,
జానకిం బడయుటకై-సర్వసాహాయ్యము
నాదరంబునఁ జేసె-సహజుండు
ధన్యతములైరి వారలీ ధరణిఁ గాంచ
నేనుఁ జేసెడి సాహాయ్య-మెవ్వరికి ?
ఐనసోనగెద నెఖాక్స్ప యూనమూల
సత్కృపం గాని బ్రోవుమా జానకీశ. 118

శ్రీరామ దండకము

శ్రీ జానకీ మానసాంభోజ మిత్రా । పవిత్రా ।
సుచారిత్ర । కౌసల్యపుత్రా । రఘూత్తంస । శ్రీరామ ।
శ్రీ వాసుదేవాచ్యుతా । పద్మనాభా । హృషీకేశ ।
నారాయణా । మాధవానంత । దామోదరా । భక్త
దుఃఖాపహారా । దయాసాగరా । మందరోద్ధార ।
గోవింద । గోపాల । శౌరీ । మురారీ । హరీ । పన్నగాధీశ
తల్పా । జగన్నాథ । దేవేశ । నీదివ్య లీలావిశేషంబులన్
సన్నుతింపంగ నా బ్రహ్మరుద్రేంద్ర బృందారకుల్ జాల
రెన్నంగ నేనెంతవాడన్? విదేహాత్మజాధీశ। బాలుండవై
యుండియున్ దానవిన్ దాటకిన్ ద్రుంపలేదా? సుబా
హ్వాది మాయావృతా దానవానీకమున్ ద్రుంచి గాధేయు
యజ్ఞంబుఁ గాపాడలేదా ? పవిత్రంబులైనట్టి నీపాద
రేణు ప్రసారంబుచే రాతినిన్ నాతిగాన్ జేయలేదా ?
భూమానాథులెల్లన్ భయభ్రాంతులై చూడ గాధేయుఁ
డుప్పొంగ గౌరీశుచాపంబు దోర్లీల భంగంబు గావించి
లావణ్య తారుణ్య లీలావిలాసంబుల న్నింతయు నొప్పు

క్రియింపంగఁ గారుణ్యమొప్పార నక్తంచరశ్రేష్ఠమన్నించి
శోభింపంగలేదా ? కపివారిధిమున్ గూడి సంద్రమ్ము
నత్యంత శీఘ్రంబుగా దాటి లంకాపురిం జొచ్చి వంగాంచి
యీరావణుండాగ్రహోదగ్రుఁడై శూరులైనట్టి రాత్రిం
చరాధీశులం సైన్యయుక్తంబుగా సంగరక్షోణికిం బంపినన్
[illegible] తెంచి యొక్కుమ్మడిం దాకినన్ ధైర్యమున్నిల్ప
శక్యాంతకోపంబునన్ వజ్రసంకాశవత్ దివ్యబాణంబులన్
వారి ప్రాణంబులం బాపఁ గాలేద? ఆయింద్రజిత్తుండు
మాయావియై యంబరమ్మున్ బ్రవేశించి దివ్యాస్త్ర
జాలంబుచేఁ గీశసంఘంబు నొప్పింపఁగా నాంజనేయా
న్వితుండైన సౌమిత్రి ధన్వంబద్ధజ్యమ్మొనరించి రక్షో
వరుల్ భీతిఁ గుందంగ నాదిత్యులుప్పొంగ దివ్యాస్త్రముల్
దొడ్డి వైరివ్రలోకించి వైవన్ దదస్త్రంబు తీవ్రానల
జ్వాలలన్ గ్రక్కుచున్ వైరివీరుల్ విలోకింపరాట్టి శే
జోవిశేషంబుచే నొప్పుచున్ మన్ననిన్నేకమై యేగి
యయ్యింద్రజిత్తున్ రణక్షోణిఁ గూల్పంగ వీక్షించి యాహ్లా
దమ్ముం బొందలేదా ? దశాస్యుండు రోషించి శక్తిం
బ్రయోగింప నాశక్తిచే మూర్ఛఁ గొన్నట్టి సౌమిత్రి నిం
గాంచి యత్యంత సంతాపముం జెంద సద్భక్తుఁడా

వాయుసూనుండు వేగంబునన్ మందరాద్రిన్ సమీపిం
చి ఘోరాకారమూనల్ తనుం దాకినన్ వారి ప్రాణంబులన్
బాపి సంజీవినింగొంచు సూర్యోదయ మునుపూర్వమే లం
కేతెంచినన్ దన్నగోద్భూత దివ్యౌషధీవాసిత వాతంబు
గాత్రంబులన్ సోక మూర్ఛల్ దొలంగం గపిశ్రేణితో
గూడి నిద్రించి మేల్కన్న చందంబునన్ లక్ష్మణుండంత
మేల్కాంచి లేనవ్వునన్ లేచి సద్భక్తి మీఱెంతయున్
ప్రొక్కినం బెన్నిధిం గాంచి పెల్లుబ్బు నిర్భరానందంబు
నన్ దమ్మునిన్ గౌగిటం జేర్చి సమీరాత్మజ బాహ్వంబుల
వ్యాయుజుం బ్రీతి సంభావితుం జేయలేదా? బలంబుల్ వడిన్
పన్నగిల్లంగ నారావణుం డెంతయున్ భీతి చేగుండి దర్పో
ద్ధతుండున్ మహాకాయుండున్ రోషరక్తాక్ష వీక్షాప్రసా
రంబునన్ భీతిసంక్షుబ్ధలోకున్ ఘనున్ దమ్మునిన్ గుం
భకర్ణు న్వలోకింప నాతండు వేగంబ నక్తంచర గ్రామ
ణుల్ దోర్దురా వాహినీ యుక్తుడై భండనక్షోణి కేతెం
చి దోర్దర్పముప్పార నవ్వానర వ్రాతమున్ దున్మ తూ
టాడినన్ వానరుల్ భీరులై "రామ! శ్రీరామ! సీతా
పతే! మమ్ము రక్షింపవే" యంచు మిన్నంద జేరంగ

సీతామహాదేవి పాలికిన్ గ్రహింపంగ లేదా? నరేంద్రుల్
మదోన్మత్తులై సంచరింపంగ వారిన్ దురంబందు వే
వేధ్యము మారుతుల్ పొలంగొన యాఖ్యాతవృక్ లీలనిర్జించ
లేదా? ధరాజాతయున్ లక్ష్మణుండున్ వెసన్ వెంటరా
దండ్రి వాక్యంబుఁ బాలింప నాదండకారణ్య సీమన్
దపోవృత్తి సంచారమున్ సల్పి దుర్మార్గతా దైత్యులం
జల్పి చెండాడి మహాసింధ్ర సంఘంబుచే సన్నుతుల్ గాంచ
లేదా? ఖలుండా దశాస్యుండు నీవాండు లేనప్పుడాఁ జూచి
సాధ్వీలలామంబు శ్రీజానకిం గొంచు నాలంకకున్ బోవఁ
నేతెంచి యాసాధ్వి జాడల్ లవంబేనియు న్నారయున్ లేక
దుఃఖంబుచేఁ గుందలేదా? సతింగానలోఁ గానఁగాఁ బోవ
నాదారిలోఁ బక్షిరాజున్ జటాయున్ విలోకింప నాతండు
శ్రీజానకీదేవి వృత్తాంతముం జెప్ప సమ్మోదమందంబొంది
యా పక్షికిన్ మోక్షమున్ దక్షణం బిచ్చి రక్షింపలేదా?
మరుత్పుత్రుఁడౌ యాంజనేయుండు సద్భక్తుఁడై యుష్ప
దల్ సేయ సమ్మోదముం బొంది సుగ్రీవుసఖ్యంబుఁ జేమా
ర గావింపలేదా? బలోన్మత్తుఁడైనట్టి యావాలి నాలంబు
నన్ గూల్చి సుగ్రీవు నవ్వానరశ్రేష్ఠు రాజ్యంబునన్
నిల్పి పోవింపగ లేదా? ధరాజాత వృత్తాంతమున్నారయున్

శ్రీకర వార్తమున్ బంపఁగా నంజనీ పుత్రుఁడా దక్షిణాబ్ధిన్
వడిన్ దాటి లంకాపురింజొచ్చి సీతామహాదేవికై వాడ
వాడ విలోకించి యెచ్చోటఁ గానంగానన కత్యంత శోకంబుచే
నా యశోకాఖ్య నొప్పారు నుద్యానసీమన్ వెసన్ జొచ్చి
య్యచ్చోట నొక్క పృథులంబు మూలంబునన్ మూర్తిఁగొన్నట్టి
శోకంబు చందంబుగా నొప్పుచున్ బెబ్బులుల్ చుట్టి
యున్నట్టి లేడిన్ వలెన్ దానవీమూక మధ్యంబునందున్న
యా పాలలామంబునున్ గాంచి, యాదేవియే సీతగా నెంచి
తన్వామెకున్ దెల్పి మీయుంగరిన్ భక్తితో నిచ్చి మీ క్షే
మముల్ దెల్పి యాదేవి చూడామణింగొంచు నేతెంచు
వేళ స్వనంబెల్ల ధ్వంసంబుగావించి మాయావులౌ రాక్షసా
నీకమున్ గూల్చి లంకాపురిం గాల్చి యేతెంచి మీ పాద
పద్మంబులన్ భక్తి సేవించి భూపుత్రి వృత్తాంతమున్
జెప్పినన్ మోదమున్ బొందలేదా? కపివ్రాతముల్
గొల్వ సుగ్రీవ నీలాంజనేయాంగదాదుల్ మహాభక్తితో
సాయమై వెంటరా లక్ష్మణుంగూడి యా దక్షిణాబ్ధిన్ వడిం
జేరి వారాశిగర్వంబు మాయించి యానీలుచే సేతువున్
వేగ నిర్మింపఁగాఁ జేయలేదా? మహాభక్తితో మీదు
పాదాంబుజ ద్వంద్వమే సర్వసంపత్కరంబంచు మిమ్మా

గారుణ్యచిత్తంబునన్ వారిచింతల్ గృపంబాపి కోదండోప
టంకారమున్ జేసి దివ్యాస్త్రరాజిం గీగుడ్పగ రా
త్రించరుల్ నుగ్గునూచై రణోర్విన్ బడంజూచి గోపించి
యాకుంభకర్ణుండు మిమ్మున్ వడిన్ దాకి నానాస్త్ర జా
లంబుచే నొంచినన్, వానిగ్రకోక లోకంబులెల్లన్ భ
యభ్రాంతమై చూడ బ్రహ్మాస్త్రమున్ వైచినన్ వాడు
దర్ఘోర బాణాగ్ని భస్మీకృతాంగుండునై నేలగూలన్
గపిశ్రేణులందెల్ల నుదుల్ ఖేదముల్ బాసి సమ్మోద
మొప్పార మిమ్మర్చనల్ సేయలేదా? రణక్షోణిపుత్రా
ప్రమిత్రానుజుల్ గూలినం దైన్యమంబొంది దైత్యేంద్రు
డుద్దండతన్ సర్వసైన్యంబు సన్నద్ధమం జేసి దివ్యాస్త్ర
సందోహముల్ దాల్చి యుక్తంబుగా వస్త్రమాల్యాను
లేపంబులన్ బ్రీతిగ్రసేసి గౌరీసు సద్భక్తిం బూజించి తె
కింపరానట్టి సైన్యంబులంగొంచు యుద్ధావనిం జొచ్చి
పుంఖానుపుంఖంబుగా నస్త్రసందోహమున్ వైచి తూ
టాడినన్ వానరుల్ దైన్యతం గుంది "ఓ రామ! శ్రీ
రామ! శ్రీ జానకీరామ! రక్షోవిరామా! దురాత్మున్
దశగ్రీవు దున్మాడి, మీదాసులన్ మమ్ముం గాపాడవే!"
యంచు వేడన్ వడిన్ వారి సంతాపముందీర్చ దివ్య..

ష్ట్రజాలంబుచే రావణుం గాసిలం జేసినన్ వాఁడు దర్పిం
చి లావితయున్ వీడకత్యంత శౌర్యోద్ధతిన్ దాకి క్రొవ్వా
డి బాణంబులన్ మిన్ముఁ గాసిల్లఁగాఁ జేసినన్ రౌద్రతన్
క్రూరనారాచ వర్గంబుచే దైత్యసంఘంబుఁ దూటాడి
దోషాచరశ్రేష్ఠు నొప్పించి దర్పించినన్, వాఁడు చొప్పిం
తయుక్ దప్పకా వెంటనే మాఱునొప్పించినన్, కాలరు
ద్రాకృతిన్ వైరి సంఘంబు పుం దున్మి రాత్రించరాధీశు
నారావణున్ వెంటనేదున్మ బ్రహ్మాస్త్రమున్ విటసంధిం
చి సంశుద్ధ చిత్తంబుచే వైవ నయ్యస్త్రరాజంబు భూ
మ్యంతరిక్షంబు లేకంబుగా నిండి తీవ్రానల జ్వాలలన్ గ్రి
క్కుచున్ దృష్టికి వెక్కసంబై యతివ్రాత మత్యంతనూ
ర్ధ్వపాస్త్వ బుచే ఖండనక్షోణి మేసుల్ వడిన్ వాల్చ
గానేగి దైత్యాంసం దాకినన్ వాఁడు నిర్వ్యగ్రదైజ్రి
విచ్ఛిన్న పక్షంబులై క్షోణిపై వ్రాలు క్షోణీధరంబట్లు
ప్రాణంబులం బాసె యుద్ధావనిం గూలగా లోకముల్
సంతసిల్లెన్ దిగీశాది బృందారకుల్ మోదిత స్వాంతులై
దుందుభి వాద్యముల్ మ్రోయ గంధాది వేశ్యాంగనల్
లాస్యముల్ సల్ప, కల్పప్రసూనాళి వర్షించి సద్భక్తి
మీపాదపద్మంబులం గొల్వగా లేద ? ప్రేమాంతరంగం

2 గప

బుచే భర్తృడౌ రాక్షసేంద్రానుజున్ లంకాధిపున్ రాజుగాఁజేసి
మీభక్తవాత్సల్యముం దెల్పఁగా లేద? దైత్యేంద్రు ని
ర్బంధమందున్న సీతామహాదేవి సౌశీల్యమున్ సంశయిం
పంగ నాదేవి యగ్నిం బ్రవేశింప నాసప్తజిహ్వుండు శ్రీ
జానకిం దెచ్చి మీకిచ్చి యాదేవి సౌశీల్యముం సర్వసేనా
సమక్షంబునన్ జాటినన్ భూమిజం బ్రీతిఁ జేపట్టి సుహృ
న్మయానంబు నాపుష్పకారూఢులై వచ్చి ప్రీతి న్నయో
ధ్యాపురిం జొచ్చినన్ మాతలున్ భ్రాతలున్, మంత్రులు
న్ బౌరులున్, మానులున్ భక్తులున్, హర్షబాష్పాళి చె
క్కిళ్ళపై రాల మీదివ్యసంకర్షణక్షాళితాఘౌఘులై మీ
సుచారిత్రముల్ నిమ్మ గీర్తింపలేదా? సతీరత్నమా
జానకీదేవి వామాంక పీఠంబు సంశోభ్య సౌమిత్రి శ్వేతా
తపత్రంబుఁ బట్టంగ, కైకేయి సూనుండు శత్రుఘ్నుఁడున్
రెండు పార్శ్వంబులన్ నిల్చి సద్భక్తి వింజామరల్ వీవ
నాయాంజనేయుండు సంప్రీతి పాదంబు లొత్త సుగ్రీవ
కిలాంగదుల్, భల్లుకేశుండు. రాత్రించరశ్రేష్ఠుండున్
సర్వయోగీంద్రులున్ భక్తులున్ బౌరులున్ జేరి సద్భ
క్తి సేవింప రాజ్యాభిషిక్తుండవై తండ్రివోలెన్ బ్రజన్

బోఁచి మన్నింపలేదా ? కృపాసాగరా ! జానకీనాథ !
శ్రీరామ ! నిన్ సన్నుతింపంగ నాపద్మగర్భుండు, రు
ద్రుండు, శేషుండు, కాత్యాయనీ దేవియున్ జాలరో
దేవ ! ఆ సోమకుండాగమ వ్రాతమున్ గొంచు నబ్ధిన్
జొరన్ మీనమై నన్ విరోధిన్ నిరోధించి సాధించి వేదం
బులన్ వేధకున్ వేల్పులగ్గింపగా నీవె ! దేవాసురుల్
పాలమున్నీరుద్రచ్చంగ నమ్మందరంబబ్ధిఁ గుంకన్ మహా
కూర్మ రూపుండవై యద్రిఁ బైకెత్తవే ! ఆ హిరణ్యాక్షుఁ
డుద్దండ గర్వాతిరేకంబునన్ ధారుణిం జాపగాఁ జుట్టి పా
తాళముం జొచ్చినన్ వానిఁ గ్రోడంబవై దన్ని విశ్వంభరన్
గొమ్మునన్ మెత్తి రక్షింపవే ! బాలుఁడౌ భక్తు బ్రహ్లాదు
వాక్యంబుఁ బాలింప స్తంభంబునన్ నారసింహుండవై
పుట్టి దైత్యేంద్రుఁ బట్టి శిక్షింపవే ! శౌర్య తేజో విశే
షంబులన్ నిర్జరేంద్రాది దిక్పాల సంఘంబులన్ లీల ని
ర్జించి త్రైలోక్య సామ్రాజ్యముం బొంది యత్యంతమౌ సా
హసోదార్య తేజంబులన్ వెల్గు వైరోచనుం వేఁడి పాదత్ర
యంబా ధరన్ బొంది బ్రహ్మాండమున్ నిండి భూమ్యంత
రిక్షంబులన్ రెండు పాదంబులం గొల్చి వేరొక్క పాదంబు
దైత్యేంద్రు శీర్షంబునన్ మోపి పాతాళము న్నంటగా

దొరికి స్వారాజ్య పీఠంబునన్ శక్రునిన్ నిల్పి రక్షింప
వే? దుర్మదోద్రేక రాజన్యలోకంబు నత్యంత దర్పోద్ధతిన్
దాకి మున్నేయధమాంధుల్ ఘోరంబుగా జామదగ్న్యుండ
వై త్రుంపవే? రామచంద్రుండవై రావణున్ బుత్ర మి
త్రానుజ వార్త యుక్తంబుగా ద్రుంపవే? వాసుదేవుండ
వై దుష్టులౌ కంసచేదీశ సాళ్వాది భూనాథులం ద్రుంచి
భక్తాళికిన్ భద్రముల్ గూర్చి కాపాడవే? బుద్ధదేవుండ
వై మేటిధర్మం బహింసావ్రతంబంచు భూమండలం బెల్ల
జాటించి దేశంబునన్ శాంతి సద్ధర్మముల్ నిల్పవే? ధాతు
ణిన్ కల్కి మూర్తిన్ బరివర్తిల్లి ధర్మంబు స్థాపింపగా రావె?
ఓదేవ! నిన్ సన్నుతింపంగ నాబోటికిన్ శక్యమే? మూఢ
చిత్తుండ, రాగాదిబద్ధుండ, స్వల్పజ్ఞుడన్, నీదుమాయా
విమోహాంతరంగుండనై సత్యమున్ గానగాలేక భార్యాసు
తా రామగేహంబులన్ భోగముల్ నిత్యశ్రేయంబులం
చాత్మలో నెంచి సంసారవారాశిలోఁ జిక్కి సంతాప సం
తప్త చిత్తుండనైయున్న నన్నుద్ధరింపంగ నీదివ్య పద్మాం
ఘ్రి సంసేవనంబే సమర్థంబు వేరెవ్వరిన్ వేడ నన్నున్
విపన్నున్ గృపన్ జూచి, నీపై ననన్యభక్తియున్ సజ్జన

వ్రాత సంసేవయున్, జ్ఞానమున్ శీలమున్ శాంతమున్ దాంతమున్ సత్యమున్ ధర్మమున్ సర్వభూతాళిపై నిర్మల ప్రేమయున్ నీదులీలా విశేషంబులన్ సన్నుతింపంగ సద్వాణియున్ సద్యశంబున్ గృపాయత్తచిత్తంబునన్నిచ్చి నాపాపపుంజంబులం బాపి, దుఃఖంబులన్ మాపి, దైన్యంబులన్ దూల్చి, యజ్ఞానమున్ గూల్చి, మాత్సర్యమున్ మాన్పి, క్రోధాదులన్ గాల్చి, రాగాదులన్ రాల్చి, రోగాదులం ద్రుంచి జన్మాఘాలన్ జీల్చి భద్రంబులం గూర్చి నాజన్మసాఫల్యముం జేసి రక్షింపవే భక్తచింతామణీ! పాహిమాం! పాహిమాం! పాహిమాం! రామచంద్రా! నమస్తే, నమస్తే, నమస్తే నమః.

శ్రీ రామచంద్రార్పణ మస్తు.

తే॥ సర్వధారి సంవత్సర చైత్రశుద్ధ
నవమి శనివార పుణ్యదినమ్ము నందు
జరుగు శ్రీ రామ నవమి యుత్సవము వేళ
భక్తి గృతి నిచ్చితిన్ రామ భద్రునకును.

తప్పొప్పుల పట్టిక

పేజీ.	పద్యము	తప్పు	ఒప్పు
(ii)	విన్నపము	కైవశం.	కైవసం.
	,,	కించిజ్ఞత	కించిజ్జ్ఞలి
(iii)	,,	దక్షిణాంబ	దత్త్క్షిణాంబ
	,,	దెలియకనే	దెలియకయే
	,,	మన్నిచి	మన్నించి
	,,	నానందాశ్రు	నానందాశ్రువు
	,,	కర్పించుకొంటిని	కర్పించితిని
2	3	డోసగును	డోసంగును
4	11	వశుధేశుడు	వసుధేశుడు
5	17		దేవేంద్రారి
9	26	ధవళమ్మై	ధవళమై
	,,	భ్యారసతుష	భ్యాసరతుష
10	3	దుగ్ధవరాశి	దుగ్ధవారాశి
12	12	పావనంబ్తైన	పావనంబైన
13	18	శుశ్లోకు	సుశ్లోకు
15	30	ప్రదాయక	ప్రదాయక

పేజీ	పద్యము	తప్పు	ఒప్పు
16	34	సురుల	సురల
20	50	పుణ్యా	పుణ్యా
21	52	భక్తపారీణ	భక్తపాలన
22	56	భవభయాచ్ఛేదన	భవభయచ్ఛేదన
28	80	నంతయే	నంతియే
29	85	ననెట్లు	నన్నెట్లు
31	94	లక్ష్యమై	లక్ష్యమై
34	104	సపనయించి	నపనయించి
36	113	హేయహల్య	హేఅహల్య
		హేయర్క	హేఅర్క
38	116	లోకముల	లోకములకు
40	దండకము	సుబాహ్వాది	సుబాహ్వాది
42	,,	వారాగశిర్వంబు	వారాశిగర్వంబు
43	,,	రాత్రించరాధీశులం	రాత్రించరాధీశులన్
45	,,	కృతాగుడ్డునై	కృతాంగుండ్డునై
47	,,	స్వేతాతపత్రంబు	శ్వేతాతపత్రంబు
46	,,	వైరోచనుంవేశి	వైరోచనున్వేడి

The National Press, Madanapalle. C. 500.